ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 26 ] [ ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 4
Total No. of Questions : 26 ] [ Total No. of Printed Pages : 4

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 118-L (NS)**

**Code No. : 118-L (NS)**

# ಡಿ.ಇಡಿ. ಪ್ರಥಮ ವರ್ಷ

# D.Ed. FIRST YEAR

# ಕಲಿಕೆಯನ್ನು ಅನುಕೂಲಿಸುವುದು (ಕಿ.ಪ್ರಾ.ಶಾ.) — ಪರಿಸರ ಅಧ್ಯಯನ

# FACILITATING LEARNING ( LPS ) — ENVIRONMENTAL STUDIES

(తెలుగు భాషాంతర)
(Telugu Versions)
**(ಹೊಸ ಪಠ್ಯವಸ್ತು)**
**(New Syllabus)**

ದಿನಾಂಕ : 08. 01. 2020 ]
Date : 08. 01. 2020 ]

ಸಮಯ : ಬೆಳಗ್ಗೆ 10.00 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 1.00 ರವರೆಗೆ ] [ ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 60
Time : 10.00 A.M. to 1.00 P.M. ] [ Max. Marks : 60

*ಅಭ್ಯರ್ಥಿಯ ನೋಂದಣಿ ಸಂಖ್ಯೆ*
*Register Number of the Candidate*

**భాగము - I**

కింది ప్రతి ప్రశ్నకు నాలుగు పర్యాయ జవాబులివ్వడమెనది. ఏదేని సరెన ఒక జవాబును మాత్రం ఎన్నుకుని రాయండి. ప్రశ్నలన్నియూ తప్పనిసరి : 10 × 1 = 10

1. చిన్న పిల్లలు ఆటద్వారా నేర్చుకోవడాన్ని ఆస్వాదిస్తారు. ఈ క్రమంలో సరెన విధానం

   (A) కలి-నలి (B) నలి-కలి

   (C) చేస్తూ నేర్చుకోవడం (D) ప్రయోగశాల అభ్యసనం

2. పదం 'Environner' ఈ భాషనుండి తీసుకోబడింది

   (A) ఇంగ్లీష్ (B) గ్రీకు

   (C) ఫ్రెంచ్ (D) అరబ్బీ

3. ఏదేని ప్రాణి తమ ఉనికిని నిలబెట్టుకోడానికి అనుకూలకర పరిస్థితిని కనుగొను ప్రదేశంను ఇలా అంటారు

   (A) నది (B) అరణ్యం

   (C) ఎడారి (D) ఆవాసం

4. పరిసర అధ్యయనపు బోధనాభ్యసన లక్ష్యం ఏమనగా

(A) పిల్లల్ని స్వాభావిక ప్రపంచానికి పరిచయించుట

(B) పరిసరానికి సంబంధించిన సమస్యలు మరియు అక్కరల గూర్చి నిర్ణయం తీసుకోడానికి సమర్థులను చేయుట

(C) పరిసరపు సమస్యలను అర్థంచేసుకునేటట్లు సహాయంచేయుట

(D) ఇవన్నియూ

5. బడితోటను పెంచుట ద్వారా విద్యార్థులలో పెంపొందించదగు విలువ ఇది

(A) శ్రమ సంపకం (B) వ్యాపారం

(C) శ్రమ గౌరవం (D) వస్తువుల సంగ్రహం

6. వార్తాపత్రికల ద్వారా లభించెడి వివరాలను పరిసర అధ్యయనంలో ఈ కింది ఏ క్రమం సరెనది

(A) చర్చా విధానం (B) క్రీడా విధానం

(C) కథా విధానం (D) బోధనా విధానం

7. ఏ సంవత్సరపు జాతీయ విద్యా ప్రణాళికా చట్రం ప్రస్తుతం ఆచరణలోవుంది

(A) 2005 (B) 2010

(C) 2000 (D) 2003

8. ఉపాధ్యాయుడు విద్యార్థులకు 'మట్టి' పాఠాన్ని బోధించుటకు ఎంచుకోదగు అత్యంత పరిణామకారియెన వనరు ఇది

(A) వీడియో చిత్రాలు (B) సహజమెన మట్టి

(C) వార్తా పత్రికలోని సమాచారం (D) చిత్రపటం

9. కార్యక్రమంయొక్క ఏవేని దశలో లిపి, పునర్ వీక్షణకు అవకాశంగల దృక్ శ్రవణ వనరు ఇది

(A) దూరదర్శనంయొక్క నేరు ప్రసారం

(B) వోవర్ హెడ్ ప్రొజెక్టర్ స్లైడులు

(C) వీడియో చిత్రాలు

(D) రేడియో కార్యక్రమాలు

10. జెవిక వనరులకు ఒక ఉదాహరణం

(A) నేలబొగ్గు (B) వజ్రం

(C) ముడి ఇనుము (D) నీరు

## భాగము - II

కింది ఏవేని ఐదు ప్రశ్నలకు జవాబును క్లుప్తంగా అరపేజీకి మించకుండ రాయండి : 5 × 2 = 10

11. శిశువు బాల్యావస్థ ఎదుగుదలయొక్క ఏవేని *రెండు* క్షేత్రాలను సంక్షిప్తంగా రాయండి.
12. సజీవులకు ఆవాసస్థలం యొక్క ప్రాముఖ్యత ఏమిటి ?
13. పరిసరంలో సస్యాహారుల సంఖ్య పెరిగితే భూమిపై ఏర్పడు *రెండు* పరిణామాలను తెల్పండి.
14. పరిసర అధ్యయనాన్ని ప్రాథమిక స్థాయిలో ఎందుకు పరిచయం చేయబడిందో *రెండు* కారణాలు తెల్పండి.
15. 'నగర ముదాయం' పాఠానికి సంబంధించి 'అన్వయానికి' చెందిన *రెండు* ఉద్దేశాలను రాయండి.
16. పిల్లల్లో పరిణామాత్మక అభ్యసనను కలిగించుటకు తరగతిలో నమూనాలను ఏవిధంగా ఉపయోగిస్తారు ? ఉదాహరణలతో వివరించండి.
17. సామాజిక మరియు సాంస్కృతిక సన్నివేశంలో నీటి ఉపయోగం యొక్క *రెండు* సందర్భాలను తెల్పండి.
18. సార్వజనుల (ప్రజలు) తమ ప్రయాణానికై కారు బదులుగా సైకిలు ఉపయోగం యొక్క లాభాలను వివరించండి.

## భాగము - III

కింది ప్రతి ప్రశ్నకు పర్యాయ ప్రశ్న ఇవ్వడమైనది వాటిలో **(a)** లేదా **(b)** లలో ఒకదానికి మాత్రం జవాబు రాయండి. జవాబు ఒక పేజీకి మించరాదు : 8 × 5 = 40

19. a) పరిసరంలో భౌతిక అంశాలతో పాటు జైవిక అంశాలు పరస్పరం ఆధారపడియుండుటను సరైన ఉదాహరణలతో వివరించండి.

*లేదా*

b) శిశువు యొక్క సర్వతోముఖాభివృద్ధిలో పరిసరంయొక్క ప్రాముఖ్యతను వివరించండి.

20. a) జాతీయ విద్యాప్రణాళికా చట్రం ( NCF ) 2005 కు సంబంధించి, NCERT పాఠ్యాంశాలకు అనుగుణంగా III నుండి V వ తరగతివరకు పరిసర అధ్యయనం అభ్యసనపు *ఐదు* ఉద్దేశాలను సంక్షిప్తంగా వివరించండి.

*లేదా*

b) పరిసర అధ్యయనం బోధనలో ఉపాధ్యాయులు ఎదుర్కొను సవాళ్ళు ఏవి ? వివరించండి.

21. a) జాతీయ విద్యాప్రణాళికా చట్రం ( NCF ) 2005 మరియు పరిసర అధ్యయనంలో ఇమిడియున్న *ఐదు* మార్గదర్శక సూత్రాలను తెల్పండి. వాటిలో ఏవేని *రెండింటి* ప్రాముఖ్యతను వివరించండి.

*లేదా*

b) విషయాల విషయాంశాధారిత కూర్పు యొక్క ఏవేని *ఐదు* అనుకూలాలను పట్టీచేసి, వాటి ప్రాముఖ్యతను వివరించండి.

22. a) "పరిసరం ద్వారా నేర్చుకొనుటకు మరియు నేర్పుటకు చాలా అవకాశాలున్నాయి" ఈ నిర్వచనాన్ని మూల్యాంకనం చేయండి.

*లేదా*

b) "పరిసర అధ్యయనం యొక్క అభ్యసనా ప్రక్రియలో నిరంతర మరియు సమగ్ర మూల్యాంకనంను ఉపయోగించుట ఉత్తమ." ఈ నిర్వచనాన్ని పరిశీలించండి.

23. a) పరిసరం గురించి మరియు పరిసరం కోసం పాఠశాల స్థాయిలో మీరు ఎటువంటి కృత్యాలను సమకూర్చగలరు.

*లేదా*

b) పరిసర అధ్యయనం నుండి మీకిష్టమైన ఒక పాఠాన్ని ఎంపికచేసుకుని, 5E విధానంలో ప్రతిదశకు సరైన ఉదాహరణలలో ఒక పాఠ్యపథకం తయారుచేయండి.

24. a) "పరిసర అధ్యయనంలో అనుభవాత్మక అభ్యసనకు అనేక అవకాశాలు గలవు" వివరించండి.

*లేదా*

b) "పరిసరంలో అంతర్లీనంగాగల విలువలు పిల్లల్లో అంతర్గతం కావడానికి పరిసర అధ్యయనమే ప్రముఖమైనది." విశ్లేషించండి.

25. a) పరిసర అధ్యయనపు ఉపాధ్యాయుడిగా పరిసర అధ్యయనాన్ని నేర్పుటలో / అనుకూలింప చేయుటలో మీ చుట్టూగల పరిసర కార్యాకర్తలను ఉపయోగించుకొను ఐదు తంత్రాలను రచించండి.

*లేదా*

b) ఒక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడిగా పరిసర అధ్యయనంను బోధించుటకు దృక్ శ్రవణ సాధనాలను ఉపయోగించుకొనెడి ఐదు మార్గాలను తెల్పండి.

26. a) పరిసరగత పరికల్పనలను బోధించుటకు ప్రకృతిని ఒక వనరుగా ఎలా ఉపయోగించుకోగలరు ? సరైన ఉదాహరణలతో వివరించండి.

*లేదా*

b) పరిసరం యొక్క పరికల్పనలను బోధించుటకు పరిసర వనరుల మూలాను ఎలా ఏర్పాటుచేయగలరు మరియు పరిణామకారిగా ఉపయోగించుకుందురు ?